

నిండు పౌర్ణమి.

ఆకాశం నిర్మలంగా వుంది. నక్షత్రాలు మిలమిలా మెరుస్తున్నాయి. బీచిలో పరుచుకున్న వెన్నెలకు ఇసుకంతా బంగారంలా వుంది. ఘోషలో కోరికల్లా కెరటాలు ఎగిసెగిసి పడుతున్నాయి. చల్లగా వీస్తున్న గాలి మనసుకి ఉల్లాసకరంగా వుంది.

ప్రకృతి సౌందర్యాన్ని తిలకిస్తూ ఆలోచనా సాగరంలో మునిగిపోయింది వసుంధర.

సహజమైన అందం కల వసుంధర లేతగులాబి రంగు చీరలో ఆరోజు మరీ అందంగా కనిపించింది మురళి కళ్లకి. అమాయకత్వం నిండుకున్న ఆమె ముఖారవిందాన్ని, మంచు బిందువుల్లా మెరిసే ఆమె శరీరచ్ఛాయను, మెల్లగా వీస్తున్నగాలికి మనోహరంగా నుదుట వూగిసలాడుతున్న ఆమె ముంగురులను కన్నార్పకుండ చూస్తున్న మురళికి విసుగనిపించడం లేదు.

'వసూ!' లాలనగా వుంది ఆ పిలుపు.

'ఊ' అంది ఆమె మురళికేసి తిరిగి.

'ఏమిటంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావు? కొత్తగా కథ ఏదైనా మొదలుపెట్టావా? ప్రకృతి పారవశ్యంలో మునిగి పక్కనున్న నన్నే మరిచిపోయినట్టున్నావు!'

ఆమె అందంగా నవ్వింది.

'ఇవాళ ఎందుకో నాకు చాలా ఆనందంగా వుందండీ! ఈ చల్లనిగాలి, పండు వెన్నెల, అలలపై తేలియాడుతున్న ఆ చందమామ ఇవన్నీ చూస్తుంటే నాకేమనిపిస్తుందో చెప్పనా? ఇక్కడే ఈ బీచి ఒడ్డున ఇల్లు కట్టుకుని, ఎప్పుడూ కథలు రాసుకుంటూ కూర్చోవాలనిపిస్తుంది.'

ఆమె పిచ్చి వూహకు మురళి తనలో నవ్వుకున్నాడు.

'అలా అయితే చచ్చినా బీచిలో ఇల్లు కట్టించను, మరి నువ్వెప్పుడూ కథలు రాసుకుంటూ కూర్చుంటే నా సంగతి ఎవరు పట్టించుకుంటారు?'

'మీకా బెంగేం అక్కర్లేదు. ఒక పని మనిషిని పెట్టుకుందాం లెండి!' అంది గలగలా నవ్వుతూ.

వెన్నెల వెలుగుకి ఆమె పలువరుస ముత్యాల్లా మెరిసింది.

'అంతేలే! ఈ కథలు రాసే పిల్లలతో వచ్చే చిక్కే అంత! కథలమీద చూపించే ఆ ధ్యాస కట్టుకున్న మొగుడిమీద వుండదు వీళ్లకి!' కొంటెగా అన్నాడు మురళి.

'ఏమండోయ్ కాబోయే మొగుడుగారూ! మీరు ఇప్పటినుంచే పెద్ద పెద్ద డైలాగులు వాడేస్తున్నారు—ఎవరెలా వుంటారో నాకు తెలీదుగాని నాకుమాత్రం మీ సంతోషం

తర్వాతే ఏదైనా! తెలుసా!' అంది బుంగ మూతి పెడుతూ.

'ఏదో హాస్యానికన్నాను వసూ నీమనసు నాకు తెలీదా! ఇవన్నీ చూస్తుంటే నాకేమనిపిస్తుందో చెప్పనా! తెల్లని చీరలో తల నిండా మల్లెలు తురుముకున్న నిన్ను హృదయానికి చేర్చుకుని, నిర్మలమైన నీ కళ్ళలో వెలిగే వింతవింత కాంతుల్ని చూస్తూ... తనివితీరా...!'

'అబ్బ! ఇక చాలించండి బాబూ! మీ కవిత్వం, నాకు సిగ్గేస్తోంది.' అంది మురళి భుజంమీద తలదాచుకుంటూ. సిగ్గుతో ఆమె బుగ్గలు ఎరుపెక్కాయి.

'వసూ అన్నట్టు, ఇవాళ నీకో శుభవార్త తీసుకొచ్చాను చెప్పనా!'

మురళి కళ్ళలో ఆనందం వెల్లివిరుస్తుంది. ఎన్నడూ లేని వుత్సాహమేదో అతనిలో కనిపించింది ఆరోజు.

చెప్పమన్నట్టు వసుంధర కళ్ళతోనే సైగ చేసింది.

'నాకు వుద్యోగం దొరికింది వసూ! మొన్న వెళ్ళిన ఇంటర్వ్యూలో నేను సెలక్టు అయ్యాను. మనకలలు పండే శుభఘడియలు దగ్గర కాబోతున్నాయి. కాని వసూ! నాకు దొరికింది సామాన్యమైన గుమాస్తా వుద్యోగం. నా అదృష్టం అంతవరకే పయనించింది. నీవుచూస్తే లక్షాధికారి బిడ్డవి. ఏ లోటూ లేకుండ హాయిగా జీవితం వెలిబుచ్చే నిన్ను ఈ గుమాస్తా గిరితో ఎంతవరకు సుఖపెట్టగలనో అర్థం కావడం లేదు.' అతని కంఠంలో బాధ ధ్వనించింది.

'మురళీ! నన్ను ప్రేమగా, ఆదరంగా చూసుకుంటే అంతేచాలు అంతకుమించిన ఐశ్వర్యాలేవీ నాకు అక్కర్లేదు. మీ నిర్మలమైన మనసులో నేను సంతోషంగా తలదాచుకోగలను. మీ కష్టసుఖాల్లో పాలు పంచుకుని మీ తోడునీడగా నిలువగలిగనే ధైర్యం నాకుంది.'

'నీమీద నాకా నమ్మకం వుంది వసూ! కాని మనపెళ్ళికి మీ నాన్నగారు ఒప్పుకుంటారో, లేదో అన్నదే నా అనుమానం. నిన్ను కట్టుబట్టలతోనైనా నాదానిగా పంపితేచాలు అంతకుమించి నేనేమీ ఆశించడం లేదు. నా మనసెందుకో కీడునే శంకిస్తుంది వసూ! మనపెళ్ళి ఏ ఆటంకమూ లేకుండ జరుగుతుం దంటావా?'

కులంకానివాడు

సందేహం వెలిబుచ్చాడు మురళి.

'అబ్బ! ఎందుకండీ మీకీ సందేహం? మా నాన్నగారు తప్పకుండ మన పెళ్ళికి ఒప్పుకుంటారు. ఆ నమ్మకం నాకుంది. నేనంటే నాన్నకు ప్రాణంతో సమానం. పుట్టి పెరిగి ఇంతదాన్నయి ఆయన నోటి నుండి ఇంతవరకు ఏ ఒక్క విషయంలోను కాదు, లేదు అనిపించుకోలేదు. నా సుఖం కోసం నాన్నగారు ఎన్నడూ వెనుకాడరు.' ధైర్యం చెబుతున్నట్టు అంది వసుంధర.

'పిచ్చి వసూ! రచయిత్రివయి వుండి కూడ నువ్వెందుకంత అమాయకంగా ఆలోచిస్తున్నావో నాకు అర్థం కావడంలేదు. కాసేపు నిజం మాట్లాడుకుందాం.

'మీ నాన్నగారు ఈ పట్టణంలో వున్న పెద్ద వ్యాపారవేత్తలలో ఒకరు! సంఘంలో ఆయనకు మంచిపేరు, పలుకుబడి, హోదా అన్నీ వున్నాయి. అంతటి శ్రీమంతుడి బిడ్డవు నీవు. ఇక నేను! ఏరోజుకారోజు పొట్టకూటికోసం ప్రాకులాడే ఒకసామాన్యుడి కొడుకుని. ఏ వేళా విశేషమో మనిద్దర్నీ ప్రేమికుల్ని చేసింది. కాని నింగికి నేలకు వున్నంతదూరం వుంది మన మధ్య ఇక మన కులాల సంగతి, అవికూడ వేరే! మీ నాన్నగారికి కావలసినవి నా మంచిచెడ్డలు, గుణగణాలు కావు. మీ కులంకాని ఒక నిరుపేదనైన నాకు, నిన్ను ఇవ్వడానికి ఆయన సుతరామూ అంగీకరించరు. అలా దూరంగా చూడు! నింగి నేల కలిసినట్టే అనిపిస్తున్నాయి. కానీ, నిజానికి అవి ఎక్కడా కలియవు.

'వసూ! నీకు నచ్చిన చీర కొనుక్కుంటానంటే పర్సుదీసి పచ్చనోట్లు ఇవ్వడం, క్రికెట్టు టెస్టు చూడటానికి మద్రాసు వెళ్తానంటే ఎయిర్ టిక్కెట్టు తీసిఇవ్వడం... ఇలాంటి కోరికలు ఎన్నైనా తీర్చగలరు మీ నాన్న కాని, 'నాన్నా? నేనొక అబ్బాయిని ప్రేమించాను. అతను పేదవాడు. మన కులంవాడు కాదు, అతనితో నా పెళ్ళి జరిపించండి' అనే నీ జీవితేచ్ఛను మీ నాన్న తీర్చలేరు వసూ! జీవితానికి అసలైన అర్థం అప్పుడే కనిపిస్తుంది. చల్లని వెన్నెలను కురిపిస్తున్న ఈ ఆకాశమే ఒక్కోసారి అగ్నివంటి వడగళ్ళను కూడ రాలుస్తుంది.' నిజాన్ని చాల సూటిగా చెప్పాడు మురళి.

'మీరు చెప్పింది నిజమే మురళి! ఈ ఆలోచన నాకు స్వప్నమాత్రంగానైనా రాలేదు. తొందరలోనే మన విషయం నాన్నగారితో మాట్లాడతాను. ఆయన ఒప్పుకుంటే సరేసరి లేకుంటే అప్పటికీ మీరే అనుకుని ధైర్యంగా మీ వెంట వచ్చేస్తాను' అంది వసుంధర మనస్ఫూర్తిగా.

'ఆ ఒక్కమాట చాలు వసూ! నీ నుండి ఆ సమాధానం కోసమే నేను కూడ ఎదురు చూస్తున్నాను' అంత ధైర్యం నీలో వుంటే నేను నిశ్చింతగా వుండగలను.'

అతని హృదయం తేలిక పడింది. వసుంధరను రెండు చేతులతో దగ్గరకు తీసుకుని మనసారా కౌగిలించుకున్నాడు.

* * *

ఆ రాత్రి భోజనాలయ్యాక తండ్రి గదిలో అడుగు పెట్టింది వసుంధర. ఆ వేళప్పుడు అనంతమూర్తిగారు ఆఫీసు ఫైళ్ళు చూస్తూ వుంటారు. సాధారణంగా ఆ గదిలో ఎవరూ అడుగు పెట్టరు. ఎంత అవసరమైతే తప్ప ఆ సమయంలో అతణ్ణి ఎవరూ పలకరించరు. సరిగ్గా భోజనం వేళకు ఆయనే స్వయంగా డైనింగ్ హాలుకి వస్తారు. భార్యాపిల్లలతో నవ్వుతూ, మాట్లాడుతూ భోంచేస్తారు. భోజనం ముగించాక నిద్రపోయే ముందు విధిగా ఆఫీసు కాగితాలని చూసుకుంటారు.

ఏదో ఫైలు తిరగేస్తున్న వాడల్లా కూతురి రాకను చూసి తలెత్తాడు అనంతమూర్తి.

'ఏమ్మా! ఇలా వచ్చావు? ఇంకా నిద్రపోలేదా?' ఎంతో సౌమ్యంగా వుంది అతని కంఠం.

పెద్దవాళ్ళయిన కూతుళ్ళు ఇద్దర్నీ పసిపిల్లల్లా చూసుకోవడం అతనికి అలవాటు. అందులో పెద్దకూతురు వసుంధర అంటే అతనికి ప్రాణంతో సమానం. ఆమె ప్రవర్తన మీద అతనికి మంచి నమ్మకం వుంది. ఏనాటికైనా తన వంశమర్యాదను నిలబెడుతుందనే ప్రగాఢ విశ్వాసముంది.

వసుంధరకు తండ్రి అంటే చనువుతో పాటు భయభక్తులు వున్నాయి. అతని మనసు కష్టపడేలా ఆమె ఎన్నడూ ప్రవర్తించలేదు. అతనికి ఇష్టం లేని పని

ఆమె ఏనాడూ చేసి ఎరుగదు. తండ్రి చేత ఆమె ఏ విషయంలోను కాదు, లేదు అని పించుకోలేదు.

ఏది కావాలన్నా ఎంతో చనువుగా అడిగి తీసుకునే వసుంధరకు ఆరోజున తండ్రి ముందు నోరు విప్పడానికి ఎందుకో భయం కలిగింది. తన మనసులో వున్న కోరికను ఎలా చెప్పడమా? అని ఆలోచనలో పడింది. చెబితే ఒప్పుకుంటారో, లేదో అనే సంశయంలో పడింది. టేబిలు మీద వున్న పత్రికను పూరికే అటూ ఇటూ తిరగేస్తూ మౌనంగా వుండిపోయింది.

కూతురి మౌనాన్ని చూసి, 'ఏమాా్మ! డబ్బేమైనా అవసరం వచ్చిందా?' యథాలాపంగా నవ్వుతూ అడిగాడు అనంతమూర్తి.

'అందుకు కాదు నాన్నా! మీతో ఒక ముఖ్యమైన విషయం చెప్పాలని వచ్చాను.' అంది కొంత ధైర్యం చేసి.

చేతిలో వున్న ఫైలు మూసేసి, "ఏమిటమ్మా అంత ముఖ్యమైన విషయం? చెప్పు! వింటాను' వినాలని కుతూహలం కనబరుస్తూ అడిగాడు అనంతమూర్తి.

ఉన్న ధైర్యాన్ని అంతటిని కూడగట్టుకుని మురళితో తన ప్రేమ విషయమంతా పూస గుచ్చినట్టు చెప్పింది వసుంధర.

విషయమంతా విన్న అనంతమూర్తి అదిరిపడ్డాడు. వసుంధర అంత తొందర పడుతుందని అతడు కలలో కూడ అనుకోలేదు. అందుకే ఆమె స్వేచ్ఛకు అతడు ఏనాడూ అడ్డు చెప్పలేదు. ఆమె ప్రవర్తనను ఏనాడూ శంకించలేదు. అన్ని విషయాల్లోను తన మాటను గౌరవించే వసుంధర అంతకు తెగిస్తుందని అతడు వూహించలేకపోయాడు. తన చెవులను తానే నమ్మలేక పోయాడు అనంతమూర్తి. అంత వరకు ప్రశాంతంగా వున్న అతని ముఖంలో గంభీరత చోటు చేసుకుంది.'

'అమ్మా వసుంధరా! ఎంత తొందర పడ్డావు తల్లీ! నీ కోరిక న్యాయసమ్మతమే అయినా నేను తీర్చలేని అశక్తుడిని. నా ఇబ్బందులేమిటో నీకెలా చెబితే అర్థమవుతుంది ?

'ఈ వూరిలో సగానికిపైగా నాకు వంగి సలాములు చేస్తారు. పెద్ద పెద్ద కంపెనీల్లో నాకు షేర్లు వున్నాయి. నలుగురిలో నాకు గౌరవమైన స్థానముంది. మనది 'నిప్పులాంటి వంశమని బయట పదిమంది చెప్పుకుంటారు. మనల్ని వేలెత్తి చూపడానికి మచ్చుకి ఒక్కడంటే ఒక్కడు ఈ భూమ్మీద ఇంకా పుట్టలేదు. ఇన్నేళ్లుగా నేను కాపాడుకుంటూ వస్తున్న మన వంశమర్యాదలను, నేను గడించిన ఈ కీర్తిప్రతిష్టలను ఈనాడు నువ్వు తుడిచిపారేస్తావా తల్లీ ! నీవు ప్రేమించిన అబ్బాయి లేబిల్‌లో కొట్టుకునే సామాన్యమైన వ్యక్తి అంటున్నావు. మన కులం కానివాడు అంటున్నావు. ఎంతటి విషమ పరిస్థితిలో' పడేశావమ్మా నన్ను! నీకెలా నచ్చచెప్పాలో నాకు అర్థం కావడంలేదు.

'మీ నాన్న పదిమందిలో గౌరవంగా తల ఎత్తుకుని తిరగాలనే సదుద్దేశమే నీకుంటే నీ అభిప్రాయం మార్చుకోక తప్పదు వసుంధరా ! నామాట కాదని నీవు అతనినే పెళ్లాడదలిస్తే ఈ తండ్రిని ప్రాణాలతో చూడలేవు. నీవు రచయిత్రివి. అన్ని మంచి చెడ్డలు నీకు తెలుసు. నీకు నేను వేరే చెప్పాలా అమ్మా!'' అర్థిస్తున్నట్టుగా వుంది అతని కంఠం.

తండ్రి సమాధానం విన్న వసుంధరకు మతిపోయినంత పనయింది. గుండెలు వేగంగా కొట్టుకోవడం మొదలుపెట్టాయి. మూగబోయిన దానిలా ఆమె అలాగే మౌనంగా వుండిపోయింది.

మురళి కళ్ళముందు కదిలి, 'నా మాటల్లో ఎంత నిజముందో ఇప్పుడైనా అర్థమయిందా వసూ!' అని అడుగుతున్నట్టుగా వుంది!

తనను మనస్ఫూర్తిగా ప్రేమించి ఎన్నెన్నో ఆశలు పెంచుకున్నాడు మురళి. తన నిర్ణయాన్ని మార్చుకోమని దీనాతి దీనంగా అర్థిస్తున్నాడు తండ్రి.

వసుంధర ఎటూ నిశ్చయించుకోలేని సందిగ్ధంలో పడింది. ఆమెకు అంతా అయోమయంగా వుంది. మురళిని దూరం చేసుకోవడానికి ఆమె మనస్సాక్షి అంగీకరించడం లేదు. తండ్రిని ఎదిరించేందుకు ధైర్యం చాలటం లేదు. నచ్చ చెప్పేందుకు మాటలు రావడం లేదు. గుండెలు మాత్రం తీవ్రంగా కొట్టుకుంటున్నాయి. పరిస్థితి ఇంత తీవ్ర రూపం దాలుస్తుందని ఆమె లీలగానైనా వూహించలేదు. అంతరాంతరాల్లో అనుభవించే ఆవేదనకు కనుకొలకుల్లో కన్నీరు నిండుకుంది.

కూతురి కళ్ళలో కన్నీరు చూసిన అనంతమూర్తి కొంత కలవర పడ్డాడు.

'అమ్మా వసుంధరా! ఏనాడూ లేనిది ఈ రోజున నీ మనసు నొప్పించాను. ఈ ఒక్క కోరిక తీర్చలేని ఈ తండ్రిని క్షమించు తల్లీ! అతణ్ని నీవు మరిచిపోక తప్పదమ్మా! మీ బావ శివప్రసాద్‌కి నిన్నిచ్చి చేయాలని చిన్నప్పటి నుండి అనుకుంటున్నదే! బావ అన్ని విధాల నీకు తగినవాడు. అతనికి డాక్టరుగా మంచి పేరుంది. అందం, ఐశ్వర్యమూ అన్నీ వున్నాయి. నీకేలోటూ వుండదు. అందులో నువ్వంటే బావకు



లెంతో యిష్టం. శివ నన్ను సుఖంగా చూసుకుంటాడు. ఆ నమ్మకం నాకుంది తల్లీ! ఈ సంబంధం మీ అమ్మకు కూడ ఇష్టమే' అన్నాడు నచ్చచెప్పే ధోరణిలో.

వసుంధర మరి వినలేక పోయింది.

'వద్దు నాన్నా! నాకసలు పెళ్లే వద్దు. ఈ జన్మలో నాకు పెళ్ళంటూ జరిగితే అది ఒక్క మురళితోనే జరగాలి లేకుంటే జీవితాంతం నేనిలాగే వుండిపోతాను.'

అంతవరకు అదుపులో పెట్టుకున్న ఆవేశం కట్టలు తెంచుకొని బయట పడింది.

ఏదో చెప్పాలని నోరు తెరిచాడు అనంతమూర్తి. గుమ్మం వద్ద అలికిడి కావడంతో తన ప్రయత్నం మానుకున్నాడు.

అప్పుడే గదిలో అడుగు పెడుతున్న నీరజను చూసి గబగబా కన్నీళ్ళు తుడుచుకుంది వసుంధర. చెల్లెలి ముందు తన దుఃఖాన్ని కనబరచడం ఇష్టం లేక లేచి తన గదికి వెళ్ళిపోయింది.

'ఏమిటి డాడీ! అక్కయ్య ఎందుకో ఏడుస్తున్నట్టుంది. వాట్ హేపెండ్ డాడీ!' తండ్రిని అడిగింది నీరజ.

'ఏమీ లేదమ్మా! నువ్వెళ్ళి పడుకో! పొద్దుపోయింది' అని వెంటనే చిన్నకూతుర్ని పంపించేశాడు.

అనుమానం తీరక మళ్ళీ వసుంధర గదికి వెళ్ళింది నీరజ. తలగడలో ముఖం దాచుకుని వెక్కి వెక్కి ఏడుస్తూ కనిపించింది వసుంధర.

'అక్కా!' అంది వీపుమీద చెయ్యేసి.

'ఏమే ఇలా వచ్చావు? ఇంకా నిద్ర పోలేదా?' అంది పొంగుకొచ్చే దుఃఖాన్ని అదుపులో పెట్టుకుంటూ.

'నువ్వెందుకో బాధపడుతున్నావు. విషయమేమిటో నాకు చెప్పకూడదా?'

వసుంధర ఏ సమాధానమూ చెప్పలేదు.

'మురళి విషయం గాని చెప్పావా ఏమిటి? నాన్నగారితో!' సందేహం పట్టలేక అడిగింది నీరజ.

'అబ్బ నీరజా! నన్ను విసిగించకే! దయచేసి నన్ను ఒంటరిగా వదిలెయ్యి. ప్లీజ్!'

నీరజ మరో మాటలేకుండ తన గదికి వెళ్ళిపోయింది.

* * *

ఉదయం పది దాటినా వసుంధర పడక దిగలేదు.

కులంకానివాడు

'వసూ! ఎంత పొద్దెక్కిందో చూడు! లేమ్మా...లే!' తట్టి లేపుతూ అనునయంగా అంది భాగ్యలక్ష్మి.

ఎంతో బలవంతం మీద లేచింది వసుంధర. ఎదురుగా వున్న తల్లిని చూసి, 'అమ్మా'! అని బావురు మంది, పెల్లుబికే దుఃఖాన్ని అదుపులో పెట్టలేక.

'ఊరుకో వసూ! ఉదయం ఆఫీసుకి వెళ్తూ మీ నాన్నగారు అన్ని విషయాలు నాతో చెప్పారు. మీ నాన్న మనసు నీకుమాత్రం తెలీదా? పిచ్చిపిల్లా! ఇంతవరకు ఆయన మీకు ఏ విషయంలో లోపం చేశారు? మీ ఇద్దరిని తన చెరొక కన్నుగా చూసుకొంటున్నారు. నీ విషయం విన్న దగ్గరనుండి ఒక కంటిలో ముళ్లు దిగబడినంతలా బాధపడిపోతున్నారు. మేము ఏది చేసినా అది మీ మంచికోరేనమ్మా! నీకెలా నచ్చచెప్పాలో నాకు అర్థం కావడం లేదు. నీ అభిప్రాయం మార్చుకోక తప్పదు వసూ! లేకుంటే పరువు ప్రతిష్ట అంటూ ఆయన ఏ అఘాయిత్యానికైనా పూనుకుంటారు. నీ మూలంగా అందరి జీవితాలూ నాశనమవుతాయి. అది నీ కిష్టమేనా? చెప్పు వసూ! అందరి మంచిని కోరేదానివయితే ఆ అబ్బాయిని నీవు శాశ్వతంగా మరిచిపోవాలి వసూ!'

'నీవు కూడ అమాటే అంటున్నావా అమ్మా!' బేలగా అంది వసుంధర.

'వసూ! అన్నీ తెలిసివుండి ఎందుకంత అమాయకంగా ప్రవర్తిస్తున్నావో అర్థం కావడంలేదు. మీ నాన్నగారి పరువు ప్రతిష్టల మాట అటుంచు. నీరజ సంగతి ఆలోచించావా? మా మాట కాదని ఒకవేళ నువ్వు అతనినే చేసుకుంటే దాని పరిణామం ఎంత తీవ్రంగా వుంటుందో తెలుసా! ఒక కులం కానివాడితో లేచిపోయిన దాని చెల్లెలని నీరజ గురించి ఈ లోకం తేలికగా మాట్లాడుతుంది. నీ స్వార్థం నీరజ జీవితాన్ని ఒక అగ్నిపరీక్షకు నిలబెడుతుంది. ఏ పాపము ఎరుగని దాని బ్రతుకు బజార్న పడుతుంది. అభిమానమున్న వాడెవడూ దానిని కట్టుకోవడానికి ముందుకి రాడు. అప్పుడు దాని పెళ్లి ఒక పెద్ద సమస్యగా తయారవుతుంది. అది కుళ్లి కుళ్లి ఏడుస్తూ వుంటే నువ్వు సుఖపడగలవా? తొందరపడకుండా ఆలోచించు వసూ!

'నీరజ అభము శుభము ఎరగని పిల్ల. దాని పెళ్లి నవ్యంగా జరిగి అది ఒక ఇంటిది కావాలని నీవు మనసారా కోరుతున్నట్టయితే ఈ త్యాగం చెయ్యక తప్పదు!

'మీ నాన్నగారు ఇచ్చిన మాటను నిలబెట్టడానికి నువ్వు బావను చేసుకుంటే ఏ సమస్యలూ వుండవు. చిన్నప్పటినుండి నీ మీద మీ నాన్నగారు పెంచుకున్న ఆశల్ని నిలబెట్టడం నీ ధర్మం. అంతకుమించి నేనేమీ చెప్పలేను' నిజాన్ని ఎంత సూటిగా చెప్పిందో అంత నేర్పుగానూ చెప్పింది భాగ్యలక్ష్మి.

వసుంధర మౌనంగా ఆలోచించడం మొదలుపెట్టింది. ఆమెలో ఒక్కసారిగా అనేకమైన ప్రశ్నలు తల ఎత్తాయి.

ధైర్యంచేసి తను మురళిని చేసుకుంటే నీరజ గతి ఏమౌతుంది? అమ్మ చెప్పినట్టు దానిని ఎవరు చేసుకుంటారు? తన స్వార్థం కోసం ఒక అమాయకురాలి జీవితంలో నిప్పులుపోసి వెళ్లిపోవడమా? తన తోడబుట్టిన చెల్లెలు కుళ్లి కుళ్లి ఏడుస్తుంటే తను సుఖంగా బ్రతకగలదా?

ఎన్నటికీ అలా జరగడానికి వీల్లేదు. తన మూలంగా నీరజ జీవితం నాశనం కాకూడదు. తన కళ్లలో కన్నీరు నింపుకొనైనా మరొకరి కళ్లలో ఆనందం నింపాలి. తను ఈ త్యాగం చెయ్యక తప్పదు!' వసుంధరలో ఏదో తెగువ చోటు చేసుకుంది.

'త్యాగం అనే పదంతో నా మనసుని ముక్కలు చేసేశారు మురళీ! నా మాట నిలుపుకోలేకపోయాను. నన్ను క్షమించు మురళీ!' ఏ మూలనుండో ఘోషించింది ఆమె అంతరాత్మ!

* * *

వసుంధర వివాహం వైభవంగానే జరిగింది.

కలలుగన్న మురళితో కాకుండ జీవచ్ఛవంలా అన్నిటికీ తలవొగ్గి డాక్టరు శివప్రసాద్ సతీమణి అయింది.

పెళ్లయిన నెలరోజులకి భర్తతో హైదరాబాదు వెళ్లిపోక తప్పలేదు వసుంధరకి.

సంఘంలో ఐశ్వర్యవంతులైనవారికి వుండవలసిన పేరు, వృత్తి రీత్యా మంచి

వలుకుబడివున్న శివప్రసాద్ నిజస్వరూపం తెలుసుకోవడానికి ఎన్నోరోజులు పట్టలేదు వసుంధరకి.
లోకంలో అతడు అన్నిటికన్నా ఎక్కువ విలువనిచ్చేది డబ్బుకి. మనిషి ప్రాణాలు పోయినా చూస్తాడు తప్ప డబ్బులేనిదే చూడడు. ఇంటికి తాగకుండ రాని రోజంటూ వుండదు. అదేమిటంటే సొసైటీలో పెద్దమనిషిగా చెలామణి కావాలనే ప్రతి ఒక్కడూ తాగితీరాలంటాడు. క్లబ్బుల్లో పేకాడడం, గుర్రాలమీద రేసు కట్టడం... ఇలాంటి వ్యసనాలు అతనిలో

విజయవాడకు చెందిన 12 ఏండ్ల మాస్టర్ రాములు ఇలా అంటున్నాడు...

"10 రూపాయలతో నేను కిడ్డీ బ్యాంక్ ఖాతాను తెరిచినప్పుడు, ఆంధ్ర బ్యాంకు నాకో కిడ్డీ బ్యాంక్ బొమ్మనిచ్చింది."

"నా దగ్గిర చిల్లర డబ్బులేవయినా వుంటె అందులో వేస్తాను — ప్రతి రోజు.
అది నిండిపోయినప్పుడు ఆంధ్ర బ్యాంకు ఆ మొత్తం డబ్బును నా ఖాతాలో జమచేస్తుంది.
నా డబ్బుమీద వడ్డీ కూడా చెల్లించింది."

"పొదుపు చేయడమంటే అదో సరదా! ఆంధ్ర బ్యాంకులో 60,000 మంది పిల్లలకు స్వంత కిడ్డీ బ్యాంక్ ఖాతాలున్నాయట."

"మీకు మాత్రం ఎందుకు వుండకూడదు? మీ నాన్నగారితో మాట్లాడు, మీకు దగ్గరలో వున్న ఆంధ్ర బ్యాంకు బ్రాంచికి ఈ రోజే వెళ్లండి."

నా స్వంత
కిడ్డీ బ్యాంక్
ఖాతాలో నాకు
రు.739.50 వున్నాయి

THE ANDHRA BANK LTD

ది ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్
ప్రధాన కార్యాలయం:
సుల్తాన్ బజార్, హైదరాబాద్.

కె. గోపాలరావు ఛైర్మన్
ఎమ్. వి. సుబ్బారావు జనరల్ మేనేజర్

జాతి సేవలో వున్న
జాతీయం చేయబడిన బ్యాంకు.

FD5/AB-1827TEA

వీన్నో వున్నాయి. అతని దురలవాట్లను దూరం చెయ్యాలని వసుంధరచేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు.

పెళ్ళికిముందు వసుంధర ప్రేమ విషయం కొంత తెలిసిన శివప్రసాద్ ఆమెను ప్రేమగా, ఆదరంగా చూడలేకపోయాడు. భార్యతో ఒక్కనాడు కూడ అతడు మనసు విప్పి మాట్లాడలేదు. ఆమెను అర్థం చేసుకోవడానికి అతడు ఏనాడూ ప్రయత్నించలేదు. భర్తపట్ల వసుంధర ఎంత అణకువగా ప్రవర్తించినా, ఎంత జాగ్రత్తగా నడుచుకున్నా ఏవేవో లోపాలు ఎత్తిచూపేవాడు. ఆమెపట్ల అతడు విరసంగానే మెలిగేవాడు. అర్థంలేని అనుమానాలతో అనుక్షణం ఆమెను మానసిక హింసకు గురిచేసేవాడు. సుఖశాంతులనేవి ఆమెకు దూరం చేశాడు.

అతడు విద్యావంతుడు. తెలివైనవాడు. కాని వాటన్నిటికి మించిన సంస్కారం మాత్రం అతనిలో లోపించింది.

తన బాధల్ని తాత్కాలికంగానైనా మరచిపోవడానికి వసుంధర తన మనసుని కదలు రాయడంలో నిమగ్నం చేసేది. రచన అంటే ఆమెకు చిన్నప్పటి నుండి అభిరుచి. రచయిత్రిగా ఆమె పాఠకుల్లో మంచిపేరు సంపాయించుకుంది. అభిమానులు కొందరు ఆమె రచనల్ని ప్రశంసిస్తూ వుత్తరాలు రాసేవారు. కొందరయితే ముఖతః కలుసుకుని మాట్లాడాలనే కోరికతో ఇంటికి వచ్చేవారు. అవన్నీ నేరాలుగా పరిగణించేవాడు శివప్రసాద్. సంకుచిత స్వభావుడైన భర్తకు నచ్చచెప్పలేక తన రచనా ప్రవాహానికి కూడ

కులంకానివాడు

ఆనకట్ట వేసింది వసుంధర.

శివప్రసాద్‌తో తన వివాహం జరిగినందుకు తన తల్లిదండ్రులు ఎంతగానో సంతోషించారు. తనను అన్నివిధాల సుఖంగా చూసుకుంటాడని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అతని ప్రవర్తన వాటన్నిటికి భిన్నంగా వుందని తెలిస్తే కన్నకడుపులు మలమలా మాడిపోతాయి. తన జీవితంలో దొరికే ప్రతి సంఘటనా గాని వస్తే కన్నవాళ్ళగుండెలు పగిలి చచ్చిపోతారు.

గుండెల్ని దొలిచివేసే ఆవేదనకు తను చిక్కి శల్యమయింది. బాధలన్నిటినీ మొండిగా భరించడం నేర్చుకుంది. తను ఈ జీవితంలో సుఖపడుతుందనే ఆశ ఏనాడో వదులుకుంది. తన బాధల్ని వినిపించి తనవాళ్ళనికూడ తనతోపాటు బాధపెటడం ఆమెకు ఇష్టం లేకపోయింది. తనవాళ్ళను సంతృప్తిపరచడం కోసం తన దాంపత్య జీవితం మూడుపువ్వులు — ఆరుకాయలుగా గడిచిపోతుందని తనవాళ్ళకు వుత్తరాలు రాసేది.

తన త్యాగం తనను ఎంతవరకు తీసుకవెళుతుందో చూడాలి?

* * *

కొండంత ఆశతో కూతుర్ని తీసుకువెళ్ళాలని వచ్చిన అనంతమూర్తి వసుంధరను ఆ దీనావస్థలో చూసి నెత్తి నోరు బాదుకున్నాడు. కళకళ లాడుతూ మహాలక్ష్మిలా వుండవలసిన తన బిడ్డ ముఖంలో గూడుకట్టుకున్న విషాదఛాయల్ని చూసి కంట తడిపెట్టుకున్నాడు.

'ఏమిటమ్మా వసుంధరా! ఇలా అయిపోయావ్?' దుఃఖం కూడుకున్న కంఠంతో అడిగాడు.

'మీరు వచ్చేముందు నీరసం వచ్చాను. అంతే నాన్నా! నుగేం లేదు' అంది నవ్వించడానికి ప్రయత్నిస్తూ! అదుపులో పెట్టుకున్న కన్నీరు కళ్ళలో సుళ్ళు తిరిగింది.

'నువ్వేదో దాస్తున్నావని నీ కళ్ళే చెబుతున్నాయి. బావ నిన్ను సుఖంగా చూడటం లేదా? చెప్పు తల్లీ! నాదగ్గర నీకు దాపరికమెందుకమ్మా!'

'అలాంటిదేమీ లేదు నాన్నా! నాలుగు రోజులు నీరసం చేసింది. అంతే! అమ్మా, చెల్లీ బావున్నారా నాన్నా!' అంది మాట మారుస్తూ.

బయట కారు ఆగిన చప్పుడయింది. తాగుడు మైకంలో వున్న శివప్రసాద్ వూగుతూ తూగుతూ ఇంట్లో అడుగుపెట్టాడు. ఏ రహస్యమయితే తండ్రి ముందు కప్పిపుచ్చడానికి ప్రయత్నించిందో అది కాస్తా వెల్లడయింది.

భర్తను సముదాయించి లోపలికి తీసుకువెళదామని వచ్చిన వసుంధరను బలవంతంగా విదిలించేసరికి ఆమె మూలపడిపోయింది.

అల్లుడి ప్రవర్తన కళ్ళచూసిన అనంతమూర్తి, 'శివా!' అని ఇల్లు దద్దరిల్లేలా కేకపెట్టాడు.

'ఎవరూ? మామయ్యగారా వుండే! ఏమిటీ అకాల ప్రయాణం? అమ్మాయిని తీసుకపోవడానికి వచ్చారా? వెరీగుడ్! నా ఇవ్వాంటే ఇలా వుండాలి. నా మనసులో

ప్రద్దేశాన్ని ఎలా కనిపెట్టేశారు మావ గారూ! మీ అమ్మాయి పద్ధతేం నచ్చలేదు. తీసుకుపొండి. నేనే పంపించెయ్యాలనుకుంటున్నాను. మీరే వచ్చేశారు. థాంక్స్!' తాగుడుమైకంలో నోటికొచ్చింది వాగి తన గదికి వెళ్లిపోయాడు శివప్రసాద్.

తన కళ్లముందు పెరిగి పెద్దవాడయిన శివప్రసాద్‌లో అంత మార్పు ఎలా వచ్చిందో అర్థంకాలేదు అనంతమూర్తికి. మార్పు అనేది మనిషిలో ఎంత త్వరగా వస్తుందో శివప్రసాద్‌ని చూసి మొదటిసారి తెలుసుకున్నాడు.

'ఎంత పొరపాటు చేశాను తల్లీ!' అన్నాడు కూతుర్ని దగ్గరకు తీసుకుని.

'పొరపాటెందుకయింది నాన్నా! నేను బాగుపడాలనేగా నాకీ పెళ్లి చేశావు. బావ మన కులంవాడు. పెద్ద డాక్టరు. అందగాడు. బోలెడంత ఆస్తి వుంది. నన్ను ఎంత సుఖంగా చూసుకుంటున్నాడో చూశావా నాన్నా?' అంది వసుంధర జీవం లేని నవ్వు పెదాలమీద తెచ్చిపెట్టుకుంటూ.

తను చేసిన తప్పేమిటో అప్పటికి గాని తెలిసి రాలేదు అనంతమూర్తికి. కూతురుకి ఏ సమాధానము చెప్పలేక తల దించుకున్నాడు.

పరువు ప్రతిష్ఠ అంటూ తన కూతురి నూరేళ్ల జీవితంలో నిప్పులుపోసిన స్వార్థపరుడు తను. తన పరువుప్రతిష్ఠలను నిలబెట్టడం కోసం తన కూతురు నిండుజీవితాన్నే నాశనం చేసుకుంది. ఆ కూతురి కన్నీళ్లు తుడిచి, ఆమె కాపురం చక్కదిద్దడం కోసం ఈ రోజు తనేం చెయ్యగలడు?

బాధతో తను కన్నీళ్లు కార్చడం తప్ప తన కూతురి కంటతడిమాత్రం తుడవలేడు. అంతా చెయ్యి దాటిపోయింది. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభమేమిటి?

ఆ మరునాడు వుదయం అల్లుడిని మంచిచెడ్డా అడిగాడు. అన్నిటికీ నింపాదిగానే సమాధానా లిచ్చాడు శివప్రసాద్. అతనికి ఎన్నోవిధాల నచ్చచెప్పాడు అనంతమూర్తి. అమాయకురాలైన తన కూతురి జీవితం నరకం చెయ్యొద్దని బతిమాలాడు. ఇకమీదట దాని జీవితానికి సుఖశాంతులు ప్రసాదించమని చేతులు పట్టుకుని ప్రాధేయపడ్డాడు. మావగారి చేతుల్లో వున్న తన చేతుల్ని బలవంతంగా విదిలించి పారేశాడు శివప్రసాద్.

ఆ బాధనంతా ఒకవైపు భరిస్తూ, 'బాబూ శివా! నీరజకు పెళ్లి నిశ్చయమయింది. ముహూర్తం వచ్చేనెలలోనే! నిన్నూ అమ్మాయిని తీసుకవెళదామని వచ్చాను' అన్నాడు బతిమాలుతున్న ధోరణిలో.

'నేను రావడానికి వీలుపడదు. నాకు అర్జంటు కేసులున్నాయి' అన్నాడు ముక్తసరిగా.

మరోసారి బతిమాలేందుకు అవకాశం లేనంత నిరసన వుంది ఆ సమాధానంలో.

పెళ్లినాడు వధువుకు ప్రేమతో ఇచ్చే కానుక...

జీవితపర్యంతంసంతోషమివ్వగల ఉషా కుట్టుమెషీన్

పెళ్లి కానుకలలో ఉషా కుట్టు మెషిన్‌వలె జీవిత పర్యంతం సంతోషమివ్వగలిగేది మరొకటి ఏదీ లేదు.



చేతితోను, కాలితోను నడిచేవి, విద్యుచ్ఛక్తితో నడిచేవి—ఏ ఇంటికి ఆ యింటికే తగ్గట్టు అనేక రంగులలోను, అనేక నమూనాలలోను ఉషా కుట్టు మెషీన్‌లు కలవు. ప్రతి కుట్టు మెషీన్‌కు అమ్మకం తర్వాత సర్వీసు నిర్వహించే సౌకర్యం ఇండియాలో ఏ ప్రాంతంలోనైనా కలదు. ఇంటిలోనే ఉషా కుట్టు మెషీన్‌పై కుట్టుపనిని నిర్వహించుకోవటం ఎంత లాభదాయకమో, మరెంతగా ఆనందదాయకమో తెలుసుకొనే అవకాశం నూతన వధువుకు కలిగించండి. నేడే ఒక దానిని కొనండి.

ధరలు—రు. 180/- నుండి గలవు.
సులభమైన వాయిదాల పద్ధతిలో కూడా దొరుకును

ఉషా నే కొనుక్కోండి—దాన్ని మించినదీ లేదు

GRANT US.1.72 TEL.

'పోనీ అమ్మాయినైనా పంపించు బాబూ!' అన్నాడు సగం చచ్చిన ఆశతో.

'మీ ఇష్టం!' అని చెప్పి వెళ్లిపోయాడు.

* * *

గుమ్మంలో అడుగు పెట్టిన వసుంధరను ఆప్యాయంగా వెళ్లి కావలించుకుంది నీరజ. ఎప్పుడూ నవ్వు ముఖంతో వుండే వసుంధరకు చిక్కి శల్యమై శోకమూర్తిలా తయారయిన ఇప్పటి వసుంధరకు ఎంతో భేదా వుంది. వసుంధరను ఆ దీనావస్థలో చూసిన నీరజ కళ్లు చెమర్చాయి.

'ఏమిటే ఇలా అయిపోయావ్?' అంది గాద్గదికంగా.

'నాకేమే బాగానే వున్నాను' అంది వసుంధర నవ్వడానికి ప్రయత్నిస్తూ!

'ఒక్కదానివే వచ్చావేం! బావ రాలేదా?' అంది నీరజ అంతలోనే ప్రసంగం మారుస్తూ.

'వారికేవో అర్జంటు కేసులున్నాయట. ముహూర్తానికల్లా వస్తానన్నారు.'

ఏడాది గడిచిన తర్వాత ఇంట్లో అడుగు పెట్టిన కూతుర్ని ఆ స్థితిలో చూసిన భాగ్యలక్ష్మికి కడుపులో దేవినట్టయింది. దుఃఖం దిగమింగుకోలేక గొల్లుమంది

కులంకానివాడు

కూతుర్ని దగ్గరకు తీసుకుని.

వసుంధర మనసు ఏ నాడో రాయి చేసుకుంది. అంతరాంతరాల్లో తను అనుభవించే బాధను పైకి కనబడనీయకుండ అందరితో మునుపటి వసుధరలాగే మెలిగింది. పెదాల వెనుక శాశ్వతంగా అయిపోయిన చిరునవ్వుని వెలికి తియ్యాలని ఎంతగానో ప్రయాస పడింది.

వసుంధర వచ్చాక ఒక్క క్షణం కూడ విడిచి పెట్టలేదు నీరజ. షాపింగులకని, సినిమాలకని, బీచికని పెళ్ళి ముందు నెల రోజులు అక్కతో సరదాగా గడిపింది. తాత్కాలికంగానైనా అక్క మనసులోని బాధల్ని దూరం చెయ్యాలని ప్రయత్నించింది.

పెళ్ళికి ఇంకా మూడు రోజులుంది. ఆ రాత్రి అందరూ కలిసి సరదాగా భోజనాలు చేశారు. పడుకోవడానికి యధాలాపంగా తన గదికి వెళ్తున్న వసుంధరను ఆపి, 'అక్కా! ఈ వేళ నాతో కలిసి పడుకోవాలి ఈ అవకాశం మళ్ళీ కలుగుతుందో లేదో!' అని తన గదికి తీసుకొని వెళ్లిపోయింది నీరజ.

ఆ రాత్రంతా నీరజ పిచ్చి పిచ్చిగా ఏదో మాట్లాడింది. చిన్నప్పుడు ఇద్దరూ కలిసి చేసిన అల్లరి, పెద్దయ్యాక చేసిన చిలిపి పనులు, అమ్మతో పోట్లాడి అలిగి నాన్నతో బ్రతిమాలించుకోవడం, పరికిణీ వోణీలు వేసుకుని కాలేజికి వెళ్ళడం, అధ్యాపకులను ఆట పట్టించడం...అలా ఒక్కొక్క విషయమే జ్ఞప్తికి తెచ్చి పడిపడి నవ్వింది.

అప్పటికి రాత్రి రెండు కావడంతో, 'నీరజా! ఇక ఆపవే తల్లీ! నీ పిచ్చిగాని. అత్తవారింటికి వెళ్ళాక ఈ అక్కను కని పెంచడం మానేస్తావా ఏం? పడుకో' అని చెప్పి వసుంధర నిద్రలోకి జారిపోయింది.

మళ్ళా ఉదయం ఆరింటికి గాని తెలివి రాలేదు వసుంధరకు నిద్ర లేచాక పక్కమీద నీరజ లేకపోవడం చూసి, తనకన్నా ముందే లేచి వుంటుందని అనుకుంది. కాని ఆమె తలగడ దగ్గర కనిపించిన వుత్తరాన్ని చూసిన మీదట ఆమెను భయం ఆవహించింది. ఆమె గుండెలు వేగంగా కొట్టుకోవడం మొదలు పెట్టాయి. ఉత్తరం మడత విప్పుతున్న ఆమె చేతులు సన్నగా వణికాయి.

అక్కా!

ఈ పెళ్ళి నాకు ఏ మాత్రమూ ఇష్టం లేదు. నా నిర్ణయం అమ్మా నాన్నకు చెప్పినా అర్థం చేసుకుంటారనే నమ్మకం నాకు లేదు. అందుకే నా దారి నేను చూసుకుని వెళ్లిపోతున్నాను. కన్నబిడ్డల సుఖం కన్నా వంశమర్యాదలు, పరువు ప్రతిష్ఠలే నాన్నకు ఎక్కువ! లోకంలో సుఖమంతా డబ్బుతోనే వుందనుకుంటాడు పిచ్చినాన్న. కానీ డబ్బు కొనలేని సుఖాలు కూడ లోకంలో చాలా వుంటాయని తెలిసి అమాయకుడు నాన్న! అలాంటి వారిని మార్చడం మనతరం కాదు. కాలమే మార్చాలి.

ఒకరి స్వార్థం కోసం నేను ఆత్మవంచన చేసుకోలేను. మనిషిగా పుట్టింది జీవచ్ఛవంలా బ్రతకడానికి కాదు. ఎదురు వచ్చిన సుఖాలను విదిలించుకుని అర్థంలేని త్యాగాలతో కష్టాలను కొని తెచ్చికోవడం పిరికివాళ్ళ లక్షణం. అర్థంలేని త్యాగాలతో నా జీవితాన్ని చేజేతులా బలిచేసుకోలేను. నిప్పు అని తెలిసి ముట్టుకునేటంత అవివేకులు ఎవరూ వుండరు. బ్రతకడం చేతకాని నీ వంటి అమాయకులు ఎవరో తప్ప!

మురళిని అంత ప్రాణపదంగా ప్రేమిం

కేంద్ర పెట్రోలియం, రసాయన్ల శాఖామంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే ఆధ్వర్యాన హిందీ చలన చిత్ర పరిశ్రమ తరఫున శ్రీయుతులు జి. పి. సిప్పీ, బి. ఆర్. చోప్రా, దిలీప్‌కుమార్, కరణ్ దివాన్, సుధీర్ సేన్, కుమారి లతామంగేష్కర్ మొదలగువారు డిసెంబరు 21 వ తేదీన శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకుని 'ప్రధాని సహాయనిధి'కి 14 లక్షల రూపాయలు అందజేశారు.

చిన నువ్వెందుకు అతణ్ణి పెళ్లి చేసుకోలేదో నాకు అర్థంకాలేదు. అంత ధైర్యం చెయ్యలేని దానివి ఎందుకు ప్రేమించావు? మనసు రాయిచేసుకుని, అన్నీ మరిచి నువ్వు బతికేస్తున్నావు. అది అందరికీ సాధ్యమనుకున్నావా? మురళి ఆ తర్వాత ఏమయ్యాడో నీకేమైనా తెలుసా అక్కా! నిన్ను మనసారా ప్రేమించిన మురళిని నువ్వే తిరస్కరించేసరికి అతనికి లోకంమీదే నమ్మకం పోయింది. అందుకే ఈ లోకంనుండి శాశ్వతంగా వీడ్కోలు తీసుకున్నాడు. నీ స్వార్థం ఒక నిండుప్రాణాన్ని బలిగొంది అక్కా!

అన్నీ తెలిసిన ఒక పెద్ద రచయిత్రివయి వుండి కూడ నువ్వెందుకంత అవివేకంగా ప్రవర్తించావో నాకు అర్థం కాలేదు. నీ చదువు సంస్కారం ఏ గంగలో కలిపేశావు? నీ రచనల గారడీతో కాఫీ కప్పులు కడిగే వాడిని కలక్టరు చెయ్యగలవు! వితంతువులకు పునర్వివాహాలు చెయ్యగలవు! కోటీశ్వరుడి కూతురికి రిక్షావాడి కొడుక్కి రిజస్టరు మేరేజిలు చెయ్యగలవు! కాని నిజ జీవితంలో నువ్వు చేసిందేమిటి? నీవు వర్ణించే ధర్మసూత్రాలు, చూపించే ఆదర్శ మార్గాలు నీవే అనుసరించలేనప్పుడు మరొకరికి చెప్పడంలో ప్రయోజనం ఏమిటి? నీ కల్పిత గాథలకు నీ యదార్థ జీవితానికి మధ్య ఎంత పెద్ద అగాధముందో తెలిసిందా!

కాలం మారింది అక్కా! దానితోబాటు మనుషులు కూడ మారారు. ఈనాడు కులాంతర, మతాంతర వివాహాలు అతి సామాన్యమైపోయాయి. మనిషిని మనిషిగా గౌరవించడం నేర్చుకుంటుంది సమాజం. కులాలు, మతాలు అనేవి ఈ లోకంలో మనిషి జన్మ ఎత్తాకే వచ్చాయని నీకు తెలీదా! మనలాంటి వాళ్లంతా ధైర్యం చేస్తేనే ఈ సమాజంలో ఇంకా మార్పు వచ్చేది. మనిషికి మనిషికి మధ్య వున్న ఈ దూరాలు దగ్గరయేది కేవలం నీలాంటి వాళ్ల రాతలవల్ల కాదు.

అమ్మా నాన్న ఏరికోరి నిన్నో పెద్ద డాక్టరు చేశారు. మన కులంవాడు ధనవంతుడు. స్వయంగా బావ! అతనివలన నీవు పొందిన సుఖం ఏమిటి? నువ్వు దాచాలని ప్రయత్నించినా దాగని కన్నీళ్ళేనా!

తెలిసి తెలిసి నేను కూడ అదే నరక కూపంలో ఇరుక్కోలేను. అందుకే నా బతుకేదో నేను చూసుకుంటున్నాను. నా మనస్సాక్షి చెప్పినట్లు నేను నడుచుకుంటున్నాను. నేను ఒకతణ్ణి ప్రేమించాను. అతనిది మన కులం కాదు. మన మతస్థుడు కాదు. డబ్బున్నవాడు అసలేకాదు. మరేమిటి చూసి ప్రేమించావని అడుగుతావేమో! అతనికి చదువుంది. సంస్కారముంది. నా ఆదర్శాలను గౌరవించే విశాలమైన హృదయముంది. తనదంటూ ఆయనకో వ్యక్తిత్వం వుంది. మగవాడికి అంతకుమించిన అర్హతలు ఇంకేం కావాలి? నమ్ముకున్న అతనితోనే నా జీవితాన్ని శాశ్వతంగా ముడిపెడుతున్నాను. భావి జీవితంలో నాకు కష్టాలే ఎదురయినా నేను బాధపడను.

అమ్మా నాన్న నా విషయం విని ఏదో అయిపోతారని భయపడుతున్నావా! అది కేవలం భ్రమ! ఒకరోజా రెండురోజులు బాధపడతారు. కాలం గడిచేకొద్దీ నా తలంపు కూడా వారికి దూరమవుతుంది. ఇక నాన్నగారి పరువుప్రతిష్ఠల సంగతి! అవి ఎక్కడికీ పారిపోవు. యంత్రాలు

ఆల్బో-సాంగ్

అన్ని వయసుల
వారికి ఆదర్శక బలవర్ధకం

మీరు అన్నివిధాల ఆరోగ్యంగా వుండాలంటే మీకు ఆల్బో-సాంగ్ అవసరం. వృద్ధులకు యువకులకు కూడా పటిష్ఠమైన శరీరాన్ని ఆరోగ్యాన్ని సంపాదించుటకు ప్రత్యేకమైన పదార్థాలు ఆల్బో-సాంగ్‌లో చేర్చబడ్డాయి. ఈ రోజు ప్రతి రోజూకూడా ఆల్బో-సాంగ్ తీసుకోండి. సర్వదా మీరు ఆరోగ్యంగా వుంటారు.



జె. అండ్ జె. డీఛేన్
హైదరాబాదు (దక్కన్)

హామీలుగానే తిరుగుతాయి. వచ్చే లాభాలు తవస్తూనే వుంటాయి. డబ్బున్న వాళ్ళదగ్గ పరువు ప్రతిష్టలకి ఏ కొదవా వుండదు వాళ్ళు పరువు ప్రతిష్టల్ని డబ్బుతో కొనగలరు. అమ్మగానూ గలరు! నిజం రాసినందుకు బాధపడకు.

మా భవిష్యత్తును పూలబాట చేసుకోవాలనే సదుద్దేశంతోనే మీ అందరికి దూరమవుతున్నాను. ఈ చెల్లి ఎక్కడున్నా నిన్ను మాత్రం మరిచిపోదు. ప్రాణముంటే మళ్ళీ కలుస్తాను.

నీరజ!

ఉత్తరం పూర్తిచేసిన వసుంధర కళ్లలో నీరు సుళ్ళు తిరిగింది. ఆ కన్నీటి పొరల వెనుక దాచిన గతం, ఆ గతంలోని ఒక్కొక్క సంఘటన సృష్టికిరణాలమాదిరి జాలిగా తట్టి వెక్కిరించాయి.

వసుంధర చేతిలోని ఉత్తరంలో కొన్ని అక్షరాలు ఆమె కన్నీటికి జాలిగా కరిగిపోయాయి. మరికొన్ని అక్షరాలు హేళనగా నవ్వుకున్నట్టు కనిపించాయి.

'నీరజ అభము శుభము విరుగనిపిల్ల' దాని పెళ్లి సవ్యంగా జరిగి అది ఒక ఇంటిది కావాలని నీవు మనసారా కోరుకున్నట్టయితే ఈ త్యాగం చెయ్యక తప్పదు!' ఆరోజు తల్లి అన్నమాటలు జ్ఞప్తికి వచ్చాయి.

వసుంధరలోని ఆలోచనా స్రవంతి కట్టలు తెంచుకుంది.

'త్యాగం—స్వార్థం!' తను రచయిత్రి. ఆ మాటలకు అర్థాలు తనకు బాగా తెలుసు! తను ఒక కులం కాని వాడిని చేసుకుంటే తన తండ్రి పరువు ప్రతిష్టలు బజార్న పడతాయని, తనవాళ్లు సమాజం ఇనుప పాదాల క్రింద నలిగిపోతారని ... కన్నవారి కన్నీళ్ళు చూడలేక, తన తోడబుట్టిన దాని బతుకు సచ్చగా వుండాలని మనలో పరవళ్ళు తొక్కే కోరికల్ని సమాధిచేసి తన

కులంకానివాడు

కులం కాని వాడనే నెపంతో తనను నమ్ముకున్న మురళిని దూరంచేసుకని, ఇష్టం లేకపోయినా తన కులంవాడితో మూడు ముళ్ళూ వేయించుకుని ... జీవితం కూడ కథలాంటిదేనని, వెచ్చటి కన్నీటికి అర్థం త్యాగమని కూడబలుక్కుంది.

తన స్వార్థానికి సానుభూతిలేని పాత్రగా మురళి ఆహుతి అయిపోయాడు. కాని, తన త్యాగానికి?...

ఎవరి సుఖంకోరి తన నూరేళ్ల జీవితాన్ని నాశనం చేసుకుందో, ఎవరి క్షేమం కోరి తన మనసును రాయి చేసుకుందో, ఎవరి బ్రతుకును పచ్చగా చూడాలని తన కులం కానివాడనే నెపంతో తనమీద ఆశలు పెట్టుకున్న మురళిని దూరం చేసుకుందో .. ఆ నీరజే ఈరోజు ఒక కులం కానివాడికి మనసిచ్చి ఎవరినీ లెక్కచెయ్యకుండ ధైర్యంగా రెక్కలు విప్పుకుని ఎగిరిపోయింది. తన త్యాగానికి ఫలితమైనా దక్కనీయకుండ జీవితాంతం కుళ్లికుళ్లి ఏడ్వమని వెళ్లిపోయింది.

రేపు ప్రొద్దుట నీరజ గురించి అందరూ నానావిధాల మాట్లాడుకుంటారు. కన్నవాళ్లు పరువుపోయిందని బాధపడతారు. దూషిస్తారు. శపిస్తారు! కాని ఎన్నాళ్లు?...

కాలచక్రం ఆగదు. అది ముందుకు తిరిగేకొద్దీ నీరజ స్మృతులు వెనక్కి మళ్లిపోతాయి. కొన్నాళ్లకు నీరజను అంతా మరిచిపోతారు. ఎవరిమాటలు నీరజకు వినిపించవు. ఎవరికోపాలు నీరజ చూడదు. మనసిచ్చిన తనవాడితో మధురస్వప్నాలు కంటూ, వెలుగురేకలతో జీవితాన్ని తీర్చిదిద్దుకుంటుంది.

కాని, తను?...

ఊహించేందుకు ధైర్యం చాలక కుప్పగా కిందికి ఒరిగిపోయింది వసుంధర! ●

ముగ్గురుమూర్ఖులు

(11 వ పేజీ తరువాయి)

'దాని విలువ పదిలక్షల వరహాలు' అని వర్తకుడు చెప్పగానే పెద్దరాణి కొనడానికి సందేహించింది. మిగిలిన రాణులు యేమంటారో అని ఆమె తనలో అనుకొంది.

వర్తకుడు అప్పుడు 'అమ్మా! మీరు యిప్పుడు డబ్బు నాకు యివ్వనక్కరలేదు. నేను యిప్పుడు వర్తకంమీద దూరదేశం వెళుతున్నాను. నేను తిరిగి వచ్చేసరికి అయిదారు సంవత్సరాలు పట్టవచ్చును అప్పుడు మీరు డబ్బుయిస్తే చాలును' అన్నాడు.

ఒక ముసలిదాసి అప్పుడు రహస్యంగా రాణితో యిలాగ అంది.

'ఈ అయిదారు సంవత్సరాల కాలంలో వర్తకుడే చనిపోవచ్చును. లేదా దేశకాల పరిస్థితులు మారిపోవచ్చును. ఆ పరిస్థితిలో మనం డబ్బు యివ్వవలసిన అవసరమే ఉండదు. లేదా ఉత్తుంగభుజ మహారాజు చనిపోయి, నందుడే రాజు కాగలడు. అప్పుడు నందుడే ఆ డబ్బు యిచ్చివేస్తాడు. అయిదారు సంవత్సరాలపోయిన తరువాత యివ్వవలసిన బాకీకి భయపడి యిప్పుడు రత్నహారం కొనకపోవడం తెలివితక్కువతనం' అని ఆ దాసి పెద్దరాణికి బోధించింది.

'ప్రస్తుతావసరం తీరిపోతే చాలును. తరువాత యేం జరుగుతుందో' అని చెప్పడానికి 'నందోరాజా భవిష్యతి' అనే సామెత అప్పటి నుంచీ వాడుకలోనికి వచ్చింది' అన్నాడు చూడామణి.

'ముల్కీ నిబంధనల గడువుకూ ఆ సామెతకూ సంబంధం యేమిటి?' అని అడిగాడు చంద్రరావు.

'ముల్కీ నిబంధనల గడువు తీరిపోయిన తరువాత తిరిగి గడువు పొడిగించడం జరగదని ప్రధానమంత్రిణి ఇందిరాగాంధీ చెప్పింది కాని అప్పటివరకూ ఇందిరాగాంధీయే ప్రధానమంత్రిణిగా ఉంటుందనే హామీ యేమిటుంది? ఈలోపున యెన్ని మార్పులు వస్తాయో?

గడువు తీరిపోయిన తరువాత యింకా కొంతకాలంపాటు ముల్కీ నిబంధనలు

(64 వ పేజీ చూడండి)